ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 17 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4



ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టిన అధికారులు 4

# నేటి నుండి భూ భారతి అవగాహన సదస్సులు

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన భూ భారతి కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా ప్రతీ మండల కేంద్రంలోని రైతు వేదిక లేదా ఇతర ప్రాంతాలలో భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు పాల్వంచ రైతు కేంద్రంలో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాచారెడ్డి మండలం గజ్య నాయక్ తాండా రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని, 19 న ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని రైతు వేదికలో, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు నాగిరెడ్డిపేట రైతు వేదికలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 21 న పిట్లం మండల కేంద్రంలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, పెద్ద కొడప్ గల్ రైతు వేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 22 న రామారెడ్డి లో ..మిగతా 2లో

### పట్టణంలోని నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా

# నీటిని సరఫర చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16 నూతనంగా కొనుగోలు చేసిన నీటి ట్యాంకర్లకు బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, పట్టణంలో నీటి సరఫరాకు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కామారెడ్డి పట్టణంలో ఇప్పటికే 8 ట్యాంకర్ల ద్వారా ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉన్న వార్డుల్లో నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని, పట్టణ విస్తీర్ణం పెరగడం, నీటి ఎద్దడి తలెత్తడంతో కొత్తగా 50 లక్షల రూపాయలతో ఐదు నీటి ట్యాంకర్లు కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వేసవి కాలంలో నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో నీటిని సరఫరా చేసి ప్రజల సమస్యలను తీర్చాలని అధికారులకు సూచించారు. అలాగే 40 లక్షలతో కొనుగోలు చేసిన జె.సి.బి. కి కూడా పూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్.ప్రక్రియ కొనసాగే నా తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని మున్సిపల్ బోర్ల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న వాటిని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, హౌసింగ్ పిడి విజయ్ పాల్ రెడ్డి, మున్సిపల్ ఏఈ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



### అప్పులు ఉన్న

# అమలు చేస్తాం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో బాల్కొండ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్ లను పంపిణీ చేయడానికి భీంగల్ విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకి స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.త్వరితగతిన వాటిపై చర్యలు తీసుకొని పనులన్నీ పూర్తి అయ్యేలా చూడాలని మంత్రి ని ఎమ్మెల్యే వేముల కోరారు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపో యిందని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు. అయినప్పటికీ ..మిగతా 2లో



## అంగన్వాడి సెంటర్లో ప్లేట్లు పంపిణీ రిటైర్డ్ ఉపాధ్యాయుడు మేకల విట్టల్!

**ప్రజా జ్యోతి బీర్కూర్ ఏప్రిల్ 16** జిల్లా లయన్స్ కార్యదర్శి మేకల విట్టల్ తల్లిదండ్రులు రాములు, గ%శీ%గవ్వల జ్ఞాపకార్థం బీర్కూర్ లో ఆరు అంగన్వాడీ కేంద్రాల్లోని 114 మంది చిన్నారులకు అన్నం తీనే గిన్నెలు పంపిణీ చేశారు. మొదటి అంగన్వాడీ కేంద్రానికి సూపరింటెండెంట్ భాను ప్రకాష్ ఫ్యాన్ కోసం రూ. 2 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సుమలత ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉపాధ్యాయుడు జిల్లా లైన్స్ కార్యదర్శి మేకల విట్టల్ ప్లేట్లు పంపిణీ చేయడం అభినందనీయమని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ%శీ%పీడీవో మహబూబ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుమలత. పంచాయతీ కార్యదర్శి మోహన్, టీచర్లు శివజ్యోతి, నాగమణి, జాహిరభాను బేగం, లలిత, సారిక, వనిత ఉన్నారు.

## నేటి నుండి భూ భారతి అవగాహన సదస్సులు

మొదటి పేజీ తరువాయి...

ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు రైతువేదికలో, బిక్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు, 23 న గాంధారి రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, సదాశివనగర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, 24 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు మున్నూరు కాపు సంఘం, వీక్లీ మార్కెట్ కామారెడ్డి లో, తాడ్వాయి రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు , రాజంపేట రైత-ువేదికలో 3.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25 న జుక్కల్ రైతు వేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, బిచ్కుంద శాంతి మున్నూరుకాపు ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు, ఈ నెల 26 న బీబీపేట్ రైత-ువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, దోమకొండ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు, 28 న నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 వరకు, మహమ్మద్నగర్ రైతు వేదికలో మధ్యాహ్నం 1.30 నుండి 3.30 వరకు, బాన్సువాడ రెడ్డి సంఘం లో మధ్యాహ్నం 3.30 నుండి 6 గంటల వరకు, 29 న డోంగ్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, మద్నూర్ రైతువేదికలో మధ్యాహ్నం 2 నుండి 5 వరకు, 30 న బిర్కూర్ రైతువేదికలో ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు, నసురుల్లబాద్ రైతువేదిక లో మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సులు నిర్వహించబడుతాయని కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులకు 200 మందికి తక్కువ కాకుండా మండలంలోని ప్రజలు, రైతుల ను ఆహ్వానించాలని, ముఖ్యంగా ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.

# అప్పులు ఉన్న అమలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని అన్నారు బాల్కొండ నియోజకవర్గంలోని లబ్దిదారులకు బుధవారం భీంగల్ పట్టణంలోని సహస్ర కన్వెన్షన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంపు, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత, ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు. ధరణి వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు భూభారతి చట్టాన్ని తెచ్చి సాంత్వన చేకూరుస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు. కాగా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేస్తూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు వారికి చెక్కులు అందేలా ఏర్పాట్లు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఎవరు కూడా కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఫోన్ కు చెక్కు మంజూరీ సమాచారం అందుతుందని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, బాల్కొండనియోజకవర్గంలోని 850 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 6.59 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడం వల్ల చెక్కుల పంపిణీలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా కౌంటర్లను నెలకొల్పి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ , భీంగల్ తహసీల్దార్, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన బాన్సువాడ నాయకులు

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 16.** రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితోపాటు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేస్ సెట్కార్ ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి జిల్లా, బాన్స్వాడ నియోజకవర్గం రాజకీయ పరిస్థితులపై నాయకులు వారితో ముచ్చటించినట్లు సమాచారం. మంత్రి, ఎంపీ ని కలిసిన వారిలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతాప్ సింగ్ రాథోడ్, సోమశేఖర్ రావు, మైలారం భాస్కర్ రెడ్డి, కామారెడ్డి జిల్లారైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుకమ్మసత్యనారాయణలు ఉన్నారు.



## నిలదీస్తే లాఠీ ఛార్జ్ లా..

### హక్కులు అడిగితే కార్యకర్తలను కొడతారా

### రోడ్డుపై బైటయించిన మాజీ మంత్రి

భీంగల్, ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నీలాదీస్తూనే ఉంటానని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు చేపట్టిన చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని నిరసిస్తూ జగిర్యాల ప్రధాన రొడ్డు పై కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బైటయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాఠీ చార్జీలకు భయపడేది లేదన్నారు. తాను ఇప్పుడు రోడ్డుపై బైటయించానని ఎంత మంది పోలీసులు వస్తారో రావాలని, వచ్చి లాఠీ చార్జి చేయాలని సవాల్ విసిరారు. తమ కార్యకర్తలపై లాఠీ చార్జి చేసిన పోలీసుల పేర్లు పింక్ డైరీ లో రాస్తున్నామని తాము అధికారం లోకి రాగానే ఎవ్వరిని వదిలేది లేదని హెచ్చరించారు. తాము మంత్రి కార్యక్రమం లో సభ్యతగా, సంస్కారంగా నడుచుకున్నామని ఎలాంటి ఇబ్బంది చేయకున్నా తమ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. మోస పూరిత హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇవ్వలేక దాటవేత ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. తమ కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేసిన పోలీసులు క్షమాపణ చెప్పే వరకు రొడ్డు పై నుండి కదిలేది లేదని హెచ్చరించారు. రాత్రి 8. 15 వరకు కూడ రొడ్డు పై ధర్నా చేయడం తో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు వచ్చి విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం తో బీఆర్ఎస్ నాయకులు ధర్నా విరమించారు.

## కామారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం బార్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు గా నంద రమేష్, ఉపాధ్యక్షుడిగా చికోటీ మురళి, ప్రధాన కార్యదర్శిగా బండారి సురేందర్ రెడ్డి, ఉప కార్యదర్శి గా మోహన్ రెడ్డి, కోశాధికారిగా వేణుప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎం. డి.సలీం, అంగ్రేజీ, విఠల్ రావు, యాదగిరి, అన్సర్ అలీ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నంద రమేష్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందు ఉండి న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా జడ్జి వరప్రసాద్, జిల్లా అదనపు జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి సుమలత, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ




సెక్రటరీ నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బట్టు దీక్ష తదితరులు పాల్గొన్నారు.




## గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు కామారెడ్డి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ %-%బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వేసవి సెలవులలో ఇంటికి వెళ్ళినప్పుడు అపరిచిత వ్యక్తులతో గుడ్ టచ్ %-%బ్యాడ్ టచ్ పై విషయంలో జాగ్రత్తగా ఉండాలని ,చెరువులకు ఈతరానిదే వెళ్ళరాదని,సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు.అలాగే షీటీం గురించి అవగాహన కకల్పించారు.షీటీం నెం. 8712686094,సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవాలని అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నెంబర్ 100 కాల్ చేయాలన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా తెలపాలని,మైనర్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లారెడ్డి ,షీ టీం బృందం,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గీత మరియు విద్యార్థినీలు,పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు నిశితంగా గమనిక పాటించాలి

### ఎస్ఐ పుష్ప రాజ్



**రాజంపేట ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)** వేసవి సెలవుల సమయంలో పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని రాజంపేట సబ్%-%ఇన్‌స్పెక్టర్ పుష్ప రాజ్, సూచించారు. బుధవారం రాజంపేట మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వేసవి కాలం సందర్భంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో, పిల్లలు ఖాళీ సమయాన్ని ఎలా వినియోగిస్తున్నారో తల్లిదండ్రులు దృష్టిపెట్టాలన్నారు. పిల్లలు మత్తు పదార్థాలకు ఆరాటపడే పరిస్థితులు ఏర్పడకుండా చూడాలి. ఎవరైనా గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్టు లేదా వాడుతున్నట్టు గుర్తిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం, అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను సానుకూల దిశలో మళ్లించేందుకు, వారి ఆసక్తులకు అనుగుణంగా క్రీడలు, చిట్కా కార్యక్రమాలు వంటి సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అంతేకాక చెడు అలవాట్ల నుండి వారిని దూరంగా ఉంచుతాయి, అని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజంలో చెడు వ్యసనాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఎస్ఐ పుష్ప రాజ్, పిలుపునిచ్చారు.

### రాజన్న గారి లక్ష్మికి కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల

# లక్ష్మీ గణపతి గుడికి సంబంధం లేదు

### విచారణ చేసి భక్తులకు న్యాయం చేయాలి

### జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవోలకు వినతి పత్రం ఇచ్చిన భక్తులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి కొత్త బస్టాండ్ ముందర ఉన్న లక్ష్మి గణపతి దేవాలయానికి రాజన్న గారి లక్ష్మికి వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ వారు ఆ గుడి మాదే నంటూ దౌర్జన్యం చేస్తున్నారని కామారెడ్డికి చెందిన కొందరు భక్తులు బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కామారెడ్డి డివిజన్ ఆర్డీవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల లక్ష్మి గణపతి దేవాలయానికి వెనుక ఉన్న దుకాణ యజమాని రాజన్నగారి లక్ష్మి ఈ గుడి మాదే అని నా భర్త కట్టించినాడు, కాబట్టి గుడికి వచ్చే భక్తులు హుండీలో వేసే డబ్బులు, హారతి పళ్ళెంలో వేసే డబ్బులు ఆమెనే తీసుకుంటున్నది. ఈ విషయమై ఆమె కుటుంబ సభ్యులు ఆమెకు మద్దతుగా బుధవారం గుడి లోపల కూర్చున్నారనీ, ఈ గుడిలో పంతుల్లను వేధిస్తున్నదన్నారు. బుధవారం మేము గుడి వద్దకు వెళ్ళగా రాజన్న గారి లక్ష్మి, ఆమె కొడుకు శ్రీకాంత్, ఆమె కూతురు పద్మ, వారి బంధువు వరాలు లు మమ్మల్ని భూతు మాటలు తిడుతూ ఒకొక్కరి సంగతి చూస్తా అని బెదిరించినారు. ఈ గుడి ప్రభుత్వ స్థలములో ఉన్నందున గుడికి వచ్చే భక్తుల చందాలతో గుడి నిర్మాణము జరిగినందున ఈ విషయమై విచారణ జరిపి, ఈ గుడిపై రాజన్నగారి లక్ష్మి కి ఎలాంటి హక్కు లేదు అని తెలిపి, భక్తులకు న్యాయం చేయగలరు అని కోరుచున్నాము అన్నారు. ఆ గుడి వారిదేనని తెలిపే ఏవైనా పత్రాలు వారి వద్ద ఉంటే వాటిని చూసి, ఆ గుడివారీదా ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదా అని విచారణ చేసి న్యాయం చేయాలని కామారెడ్డి భక్తులు కోరుతున్నారు.




## కామారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం బార్ అసోసియేషన్ భవనంలో ఎన్నికల అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు గా నంద రమేష్, ఉపాధ్యక్షుడిగా చికోటి మురళి, ప్రధాన కార్యదర్శిగా బండారి సురేందర్ రెడ్డి, ఉప కార్యదర్శి గా మోహన్ రెడ్డి, కోశాధికారిగా వేణుప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎం. డి.సలీం, అంగ్రేజీ, విఠల్ రావు, యాదగిరి, అన్సర్ అలీ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన నంద రమేష్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై ఎల్లప్పుడూ ముందు ఉండి న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా జడ్జి వరప్రసాద్, జిల్లా అదనపు జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి సుమలత, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బట్టు దీక్ష తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలి కుంట వ్యాధి సోకకుండా టీకాలు కార్యక్రమం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలో అందించిన ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు దోమకొండ మండల కేంద్రంలో వ్యాధులు పశువులకు రాకుండా అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ శివ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మ్యూనిజాషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 42 గేదెలు, ఎనిమిది ఆవులకు ఉచితంగా గాలి కుంటు నివారణ టీకాలు పశువైద్య సిబ్బంది రమేష్ బాబులతో ఇప్పించారనీ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల ఎనిమిది మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ టీకాల కార్యక్రమం మే 14 తేదీ వరకు ప్రతి గ్రామంలో చేపట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పాడి, పశు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యూ లాండ్ ల్యాబరేటరీస్ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన న్యూ లాండ్ లాబరేటరీ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన వచ్చిందని కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేఖ్ సలాం పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్న జాబ్ మేళాలు నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని నోడల్ అధికారి తెలిపారు. అదేవిధంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17వ తేదీన, బిచ్కుంద ప్రభుత్వం జూనియర్ కళాశాలలో 18వ తేదీన జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి షేఖ్ సలాం, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మొహమ్మద్ ఎజాజ్, శ్రీధర్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ హకీమ్, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శివ, అధ్యాపకులు స్వరూప్, సమీ, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్, లైబ్రరియన్ కార్తీక్ ,న్యూ ల్యాండ్ ల్యాబరేటరీ సంస్థ ప్రతినిధులు , నిరుద్యోగులు పాల్గొన్నారు.



## 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను

# విజయవంతం చేయాలి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (దోమకొండ) ఏప్రిల్ 16.** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏప్రిల్ 27 న చలో వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు గంధ్ర మధుసూదన్ రావు , మాజీ ఏఎంసీ చైర్మన్ కుంచాల శేఖర్ అన్నారు. బుధవారం దోమకొండ మండల కేంద్రంలోని పెరిక సంఘంలో పార్టీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార వ్యామోహంతో ఎన్నో హామీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని.తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల పూర్తి అసహనంతో ఉన్నారని. ప్రజలందరూ కూడా మళ్ళీ కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారని అన్నారు. ఈ సభ ద్వారా గతంలో మాదిరిగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాల తప్పిదాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి బిఆర్ఎస్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మెన్ కుంచాల శేఖర్, ముత్యంపేట్ సింగిల్ విండో చైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్,మాజీ ఎంపీపీ కానుగంటి శారదా నాగరాజు,మాజీ ఎంపిటీసీ సభ్యులు కడారి రమేష్,మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్,స్థానిక పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల పట్టణ అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రాజన్న గారి లక్ష్మికి కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల లక్ష్మీ గణపతి గుడికి సంబంధం లేదు

### విచారణ చేసి భక్తులకు న్యాయం చేయాలి

### జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవోలకు వినతి పత్రం ఇచ్చిన భక్తులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి కొత్త బస్టాండ్ ముందర ఉన్న లక్ష్మి గణపతి దేవాలయానికి రాజన్న గారి లక్ష్మికి వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ వారు ఆ గుడి మాదే నంటూ దౌర్జన్యం చేస్తున్నారని కామారెడ్డికి చెందిన కొందరు భక్తులు బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కామారెడ్డి డివిజన్ ఆర్డీవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల లక్ష్మీ గణపతి దేవాలయానికి వెనుక ఉన్న దుకాణ యజమాని రాజన్నగారి లక్ష్మి ఈ గుడి మాదే అని నా భర్త కట్టించినాడు, కాబట్టి గుడికి వచ్చే భక్తులు హుండీలో వేసే డబ్బులు, హారతి పళ్ళెంలో వేసే డబ్బులు ఆమెనే తీసుకుంటున్నది. ఈ విషయమై ఆమె కుటుంబ సభ్యులు ఆమెకు మద్దతుగా బుధవారం గుడి లోపల కూర్చున్నారనీ, ఈ గుడిలో పంతుల్లను వేధిస్తున్నదన్నారు. బుధవారం మేము గుడి వద్దకు వెళ్ళగా రాజన్న గారి లక్ష్మి, ఆమె కొడుకు శ్రీకాంత్, ఆమె కూతురు పద్మ, వారి బంధువు వరాలు లు మమ్మల్ని భూతు మాటలు తిడుతూ ఒకొక్కరి సంగతి చూస్తా అని బెదిరించినారు. ఈ గుడి ప్రభుత్వ స్థలములో ఉన్నందున గుడికి వచ్చే భక్తుల చందాలతో గుడి నిర్మాణము జరిగినందున ఈ విషయమై విచారణ జరిపి, ఈ గుడిపై రాజన్నగారి లక్ష్మి కి ఎలాంటి హక్కు లేదు అని తెలిపి, భక్తులకు న్యాయం చేయగలరు అని కోరుచున్నాము అన్నారు. ఆ గుడి వారిదేనని తెలిపే ఏవైనా పత్రాలు వారి వద్ద ఉంటే వాటిని చూసి, ఆ గుడివారిదా ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదా అని విచారణ చేసి న్యాయం చేయాలని కామారెడ్డి భక్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణానికి చర్యలు చేపట్టిన అధికారులు

**ప్రజాజ్యోతి ఎఫెక్ట్ నాగిరెడ్డిపేట్,ఏప్రిల్16(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణాన్నీ త్వరగా పూర్తి చేస్తామని హౌసింగ్ డీఈ సుభాష్ తెలిపారు.మంగళవారం ప్రజాజ్యోతి దినపత్రికలో పురోగతి లేని ఇందిరమ్మ నమూనా నిర్మాణ పనులు అనే శీర్షికతో వచ్చిన కథనాన్ని హౌసింగ్ జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు.వెంటనే నిర్మాణ పనులను చేపట్టేలా చర్యలు చేపట్టారు.దింట్లో భాగంగ హౌసింగ్ డిఈ మండల కేంద్రానికి విచ్చేసి ఎంపీడీఓ ప్రభాకర్ చారి తో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ గురించి చర్చించారు.ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పనులు పిల్లర్ల కోసం త్రవ్విన గుంతల వద్దే నిలిచిపోయాయి.ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో మూడు నెలలు గడిచినా నిర్మాణం పనులు ముందుకు సాగకపోవడంతో నిర్మాణం పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారు. మండలంలోని రామక్కపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించేందుకు ముందుకు రాగా, అతనికి నిర్మాణం పనులు అప్పగించినట్టు తెలిపారు. నిర్మాణం పనులు వెంటనే చేపట్టి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## చెడు వ్యసనాలకు పిల్లల్ని దూరంగా ఉంచాలి: ఎస్ఐ రాజు



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16** వేసవికాలం దృష్ట్యా ప్రభుత్వం పిల్లలకు సెలవులు ప్రకటితీస్తుందని, పిల్లలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చూడాలని, ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లు, కొన్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని కామారెడ్డి డివిజన్ పరిధిలోని దేవునిపల్లి ఎస్ఐ. రాజు హెచ్చరించారు. బుధవారం ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల దిన చర్యలపై నిఘా పెట్టాలన్నారు. పిల్లలకు ఇష్టమైన క్రీడలను ప్రోత్సాహించాలన్నారు.



## కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గము సాధారణ సమావేశం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** కామారెడ్డి బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజగౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గం మరియు కార్యాలయ సిబ్బంది సాధారణ సమావేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. సమావేశంలో వడ్లకొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు జరగకుండా తగిన సామాగ్రి సమకూర్చాలని తీర్మానించడం జరిగింది. అలాగే గడచిన మూడు నెలల్లో మార్కెట్ కమిటీ యొక్క ఆదాయవ్యయాలు, అభివృద్ధిపై చర్చించడం జరిగింది. అలాగే గ్రేడ్3 సెక్రెటరీగా పనిచేస్తూ మృతి చెందిన నర్సింలు కి మౌనం వహించి సంతాపం తెలియడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకురి బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్లు వలిపిశెట్టి లక్ష్మీరాజం, అవుసుల బ్రహ్మం, నూనవత్ గణేష్ నాయక్, దోమకొండ శ్రీనివాస్, మక్బూల్, రాజలింగం, కొత్త అరవింద్, జ్యోతిరెడ్డి, భూమయ్య, సుదర్శన్ రావు, జిల్లెల భూపతి రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్ల యోగుల బాహా బాహి

### అలరించిన కుస్తీ పోటీలు!

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 16 బీర్కూర్** బీర్కూరు మండలం దామరంచ గ్రామంలో బుధవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. మత్తడి పోచమ్మ జాతర సందర్భంగా ఉత్సవాల్లో దామరంచ గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. రూ. 20 నుంచి కుస్తీ పోటీలు ప్రారంభించి చివరి కుస్తీ పోటీ రూ. 3000 ముగిసింది. ఈ పోటీల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మల్లయోధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 17 నుంచి భూ భారతి రెవిన్యూ సదస్సు

### ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 16.** భూ భారతి రెవిన్యూ సదస్సులింగం పేట్ పైలెట్ మండలంగా ఈ నెల 17 నుండి 30 వరకు నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రెవిన్యూ సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు రెవిన్యూ అధికారులు సిబ్బందితో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 17 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు పోతేపల్లి, బోనాల గ్రామాల్లో, 19 న బాయంపల్లి, కన్నాపూర్, 21 న పెరుమాళ్ళ, పోలకంపేట, 22 న ఎల్లారం, మెంగారం, 23 న రాంపూర్, జల్దిపల్లె, 24 న బాణాపూర్, కోర్పోలే, లింగంపల్లి ఖుర్దు 25న భవానీపేట్, మంబాజీపేట, లింగం పేట్, 26 న కంచమహల్, కొండాపూర్, 28న నల్లమడుగు, నగరం, శేట్పల్లి సంగారెడ్డి, 30 న శెట్పల్లి ,మోతె గ్రామాల్లో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులలో యు. సురేష్ తహసీల్దార్ బృందం, ఎల్. చరణ్ సింగ్, నాయబ్ తహసీల్దార్ బృందం, రాజేశ్వర్ నాయబ్ తహసీల్దార్ బృందం లలో వారి సిబ్బందితో ఆయా గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.